సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న ఎంఎ ల్ఎ బండారు

ప్రజాశక్తి-కొత్తపేట

అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి కుటుంబానికి రూ.10 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చిన్నారి తల్లిదండ్రులకు మంగళవారం ఎంఎల్ఎ బండారు సత్యనందరావు అన్నారు. రావులపాలెం మండలం వెదిరేశ్వరం మూలగూడెం కాలనీకి చెందిన ఇళ్ల వెంకటేశ్వరావు, నాగలక్ష్మి దంపతుల 5నెలల బాలుడు అఖిల్ లివర్‌కు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. బాలునికి అందించే వైద్యం నిమిత్తం స్థానిక నాయకులు ఎంఎల్ఎ బండారు దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన ఆయన సిఎం రిలీఫ్ ఫండ్ సిఫార్సు చేయగా ఆ బాలునికి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా రూ.10 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది.

అరటి అధరహో

- భారీగా పెరిగిన ధర
- లాభాల బాటలో రైతులు
- గెలకు రూ.300 నుంచి రూ. 500

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పంటలు బాగా పండి దిగుబడి బాగా వచ్చి మంచి ధర పలికితే అంతకంటే రైతుకు ఏం కావాలి శ్రావణమాసం కావడంతో ఒక్కసారిగా పెరిగిన అరటి ధరతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చేసిన అప్పులు తీరి పెట్టుబడి పెట్టడానికి చేతినిండా డబ్బులు ఉండడంతో వారి ఆనందానికి అవధుల లేకుండా పోతున్నాయి.

నియోజకవర్గంలో 25వేల ఎకరాల్లో సాగు

కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం రావులపాలెం, ఆలమూరు, కొత్తపేట మండలాలలో సుమారు 25 వేల ఎకరాల్లో రైతులు వివిధ రకాల అరటి పంటలను సాగుచేస్తున్నారు. ఇటీవల వరుస తుపానులతో అంది వచ్చిన పంట నాశనం అయింది. గోదావరి వరదలకు పంటలు ముంపు గురవడం పిలక దశలో అరటి తోటలో ఉండడంతో రావులపాలెం అరటి మార్కెట్ యార్డుకు అరటి సరుకు తక్కువగా రావడంతో దీనికి తోడు శ్రావణమాసం కావడంతో అరటికీ మంచి ధర పలుకుతోంది.

మార్కెట్ యార్డుకు అరటి గెలను విక్రయానికి తీసుకొచ్చిన రైతులు

దీంతో కౌలు రైతులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ధర శ్రావణమాసం అంతా కొనసాగితే రైతుల కష్టాలు తీరినట్టే. అరటి గెలలను అమ్ముకునేందుకు పొలాల నుంచి రావులపాలెం మార్కెట్ యార్డ్‌కు మోటార్ సైకిల్‌పై తరలిస్తారు. రెండు నెలల క్రితం కనీసం కూలి రేటు కూడా రాకపోవడంతో రైతులు అప్పులు ఊబిలో అయోమయంలో పడ్డారు. ఇప్పుడు అరటికి మంచి ధర పలకడంతో కౌలు రైతులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు శ్రావణమాసం సందర్భంగా ఒడిశాలో రాష్ట్రానికి అరటి కర్పూర రకం ఎక్కువగా ఎగుమతులు చేస్తారు. అలాగే రావులపాలెం మార్కెట్ నుంచి మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు కర్పూర రకం అరటి రావులపాలెం మార్కెట్ యార్డ్ నుంచి ఎగుమతులు చేస్తుంటారు.

మూడు ఎకరాల్లో కర్పూర పంట వేశాం

మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని అరటి రకం కర్పూర వేశాను. పొలంలో సార్వంతం ఎక్కువ ఉండడంతో పారి సైజు గలడు వేసాయి ఒక గెల రూ.300 నుంచి రూ.500 వరకు వచ్చింది. అప్పుల పోను పెట్టుబడి పెట్టడానికి చేతి నిండా డబ్బులు ఉన్నాయి.. అరటి ధర ప్రతి ఏడాది అదే తరహాలో కొనసాగితే కౌలు రైతుల కు కష్టాలే ఉండవు.

-కల్లూరి నాగభూషణం లొల్ల, ఆత్రేయపురం మండలం

ఎకరం కర్పూరం వేశాను

మూడు ఎకరాలు మెరక భూమి ఉంది అందులో రెండు ఎకరాలు కర్పూర వేశాను. ఒక ఎకరం మొక్క దశలో ఉంది .మరో ఎకరం ఇటీవల తుఫానులకు కొద్దిగా దెబ్బతింది. మిగతా పొలంలో అరటి దిగుబడి బాగా రావడంతో పాటు శ్రావణమాసం కావడంతో ధర బాగా పలుకుతోంది. పెట్టుబడులు పోను చేతికి రూ.లక్ష పైగానే వచ్చాయి.

-అడపా బంగారయ్య, మందపల్లి, కొత్తపేట మండలం

సిఐటియు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ద్రాక్షారామలో విరాళాలు సేకరిస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వయనాడ్ ప్రజలకు అండగా నిలుద్దాం' అనే నినాదంతో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ లు విరాళాలు సేకరించారు. కేరళలోని వయనాడ్‌లో కొండచరియలువిరిగిపడిన దుర్ఘటనలో 400 మందికి పైగా మత్యువాతపడ్డారు. వందలాదిమంది గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కొంతమంది ఆచూకీ తెలియలేదు . బాధిత ప్రజలకు జరిగిన నష్టం పూడ్చలేనిది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంత సహాయ సహకారాలు అందించినప్పటికీ యావత్ భారత ప్రజానీకం అండగా నిలవాలని సిఐటియు కార్యదర్శి నూకల బలరాం అన్నారు. విపత్తు వేళ కేరళలోని వయనాడ్ ను ప్రజలు ఆదుకోవాలని దాక్షారామలో ఆశ వర్కర్లు పురవీధుల్లో తిరిగి రూ.6381లు విరాళాలుసేకరించారు. వాటిని రాష్ట్ర కమిటీ ద్వారా బాధితులకు అందజేస్తామని ఆశా జిల్లా ప్రధాన కార్యదర్శి మలక సుభాషిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా నాయకులు హేమపుష్పలత, కామేశ్వరి, అరుణ, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఆటో యూనియన్ కార్మికుల ధర్నా

ఆటో కార్మికుల నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

ఎపిలో కూటమి ప్రభుత్వం 'మహిళలకు ఉచిత బస్సు' పథకాన్ని అమలు చేయడం వలన తాము ఉపాధి కోల్పోతామని ఆటో కార్మికులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆటో కార్మికుల జెఎసితో ప్రభుత్వం చర్చలు జరిపి న్యాయం చేయాలని ఆటో కార్మికులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఆటో కార్మికులు ప్రదర్శనగా తరలి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్ర ఆటోవాలా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అన్నదానిపై ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు పొట్ట కొట్టే విధంగా ప్రభుత్వం ఉండకూడదన్నారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఆటో కార్మికులు వ్యతిరేకం కాదని తమ జీవనోపాధి కోల్పోకుండా ప్రభుత్వం తమని ఆదుకోవాలని వారు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం సిఐగా మోహన్‌కుమార్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సిఐల సాధారణ బదిలీల్లో భాగంగా ఏలూరు నుంచి ముమ్మిడివరం సిఐగా ఎం.మోహన్ కుమార్ ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఎస్.కొండయ్య బదిలీపై పశ్చిమగోదావరి జిల్లా తణుకు టౌనుకు బదిలీపై వెళ్ళారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన మోహన్ కుమార్‌ను మూడు మండలాలకు చెందిన ఎస్ఐ లు మరియు పోలీసులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మోహన్ కుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. అలాగే ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, అసాంఘిక కార్యకలాపాలైన గంజాయి, మద్యం అక్రమ రవాణా నియంత్రణపై దృష్టిసారిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ రాజకీయ కుట్రలో భాగమే

ప్రజాశక్తి-రాజోలు

ప్రధాని నరేంద్రమోడీ రాజకీయ కుట్రలో భాగమే ఎస్‌సి వర్గీకరణ అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్ అన్నారు. మంగళవారం రాజోలు అంబేద్కర్ భవనం నందు రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు జగడం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మాల మృతవీరుల సంస్మరణ సభ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి పండు ఆశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భగా అశోక్ మాట్లాడుతూ మహారాష్ట్ర తర్వాత అత్యంత బలమైన మాలల ఉద్యమానికి కోనసీమ నాంది పలుకుతుందని అన్నారు. సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణ తీర్పుపై నిరసనగా ఈనెల 11వ తేదీన అమలాపురం గడియార స్తంభం సెంటర్లో భారీ నిరసన కార్యక్రమంతో పాటు మాల మత వీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కోనసీమ వ్యాప్తంగా ఉన్న మాల సోదరులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయ్యల పరశు రాముడు, జగడం సత్యనారాయణ, విప్పర్తి సాయిబాబు,మెడబల రాజ్ కుమార్,గొల్ల చిన్ని,దీపాటి సత్య బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలతో అనధికార లేఔట్లు

- పంట బోదెలు, ప్రభుత్వ పోరంబోకు స్థలాలు వదలని వైనం
- ఫిర్యాదులు బుట్ట దాఖలు
- పట్టించుకోని యంత్రాంగం

ప్రభుత్వ పోరంబోకు, పంట బోదెను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలు

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పలువురు రియల్ ఎస్టేట్ దందా దారులు వివిధ గ్రామాలలో అనధికార లేఔట్లు (టిఎల్‌పి) వేస్తున్నారు. ఇందులో ప్రభుత్వ పోరంబోకు, ఈనాం భూములు సైతం వదలకుండా కలుపుకుంటూ లేఔట్లు వేస్తున్నారు. అయితే అధికార యంత్రాంగం పట్టించుకోకుండా వారిచ్చే కాసులకు కక్కుర్తి పడి నిబంధనలకు నీళ్ల వదులుతున్నారు. వీటిపై స్థానికులు పలువురు ఫిర్యాదులు చేసినా వారికి హెచ్చరికలు జారీ చేశామని వారు వినిపించుకోవడం లేదని చెప్పి తప్పించుకుంటున్నారు. ఈ విధమైన వాటి కోసం స్థానిక నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం హయాంలో హడావిడిగా చివరి దశలో పేదల కోసం పలు లేఔట్లు వేశారు. వాటిని ఆదరా బాదరాగా పంపిణీ చేసినట్లు నటించి చేతులు దులుపుకున్నారు. అయితే ఇప్పుడు నూతన ప్రభుత్వం కొత్తగా గ్రామస్థాయిలో ఒక్కొక్క లబ్ధిదారునికి మూడు సెంట్లు చొప్పున పట్టణ స్థాయిలో రెండు సెంట్లు చొప్పున మంజూరు చేస్తామని ప్రకటనలు వెలువడుతున్నాయి. అయితే ప్రయివేటు వ్యక్తులు కొత్తగా మండలంలోని వివిధ గ్రామాల్లో లేఔట్లు అనధికారికంగా వేస్తూ వాటిని విక్రయాలు చేస్తున్నారు. ఇదేదో అధికార లేఔట్ అనుకుని ఇంటి స్థలం కోసం ఆరాటపడే పలువురు కొనుగోలు చేసుకుని అది టిఎల్‌పి లేఔట్ అని తెలుసుకొని అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలోచొప్పెల్ల రెవెన్యూ పరిధిలో ఐదేళ్ల క్రితం ఒక లేఅవుట్ వేసి అమ్మకాలు జరిపారు. వాటికి సరైన పత్రాలు లేకపోవడంతో కొనుగోలు చేసుకున్న స్థలందారులు నిర్మాణాలు చేపట్టుకొని అధికారుల చుట్టూ లంచాలు చెల్లిస్తూ తిరుగుతున్నారు. ఇదే క్రమంలో మరో లేఔట్ ఏడాది క్రితం మొదలుపెట్టి పూర్తి చేసి విక్రయాలు చేస్తున్నారు. దీనిపై పలువురు పోరంబోకు పంట బోదెలను ఆక్రమణ చేసి లేఔట్ వేసినట్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకుండా లంచాల మాటున రియల్ ఎస్టేట్ దారులకే వత్తాసు పలుకుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి స్థానికుల నుంచి వివరాలు సేకరించి రియల్ ఎస్టేట్ దారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కార్యదర్శి వివరణ

దీనిపై చొప్పెల్ల కార్యదర్శి శ్యామ్ సుందర్‌ను ప్రశ్నించగా లేఅవుట్ యజమానులకు కొలతలు నిర్దేశించే వరకు ఏ విధమైన నిర్మాణాలు చేపట్టవద్దని తెలియజేశామన్నారు. ఇందుకు వారు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వెంకన్న ఆలయానికి నర్సరీ మొక్కల అందజేత

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సుమారు రూ.50 వేలువిలువచేసే ఫల, పుష్ప, అలంకారమొక్కలను మంగళవారం కడియం గ్రామానికి చెందిన యువ నర్సరీ రైతు వెన్నపు మణికంఠ స్వామి విరాళంగా అందించారు. ప్రతి శనివారం స్వామివారి దర్శనానికి వెళ్లే ఆ యువ రైతు తన మోక్షిత్ నర్సరీ నుంచి స్వామివారికి మొక్కలు విరాళంగా అందజేయాలనుకుంటున్నారు. దీన్తో ఆలయ సిబ్బంది ని సంప్రదించగా వారు కొన్ని రకాల పుల,పుష్ప జాతుల మొక్కలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా స్వామివారి ఆలయ ద్వారాలకు కట్టే మామిడి తోరణాలకు ఉపయేగపడే మామిడి మొక్కలు కావాలని కోరారు. ఈ మేరకు మంగళవారం మొక్కలను ఎగుమతి చేయించి మణికంఠ స్వామి వాడపల్లి పంపి ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు అందజేశారు.

మాజీ మంత్రి జక్కంపూడికి ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి సందర్భంగా మంగళవారం జిల్లాలో పలుచోట్ల ఆయన అభిమానులు, వైసిపి నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

అమలాపురం: స్థానిక నల్లవంతెన వద్ద జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి నందు పళ్ళు, బ్రెడ్డు అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసిసభ్యులు పందిరి శ్రీ హరి, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు తోరం గౌతమ్ రాజా, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు మిండగుదిటి శిరీష్, తదితరులు పాల్గొన్నారు. ఎపి యువ కాపునాడు ఇంచార్జ్ నిమ్మకాయ సురేష్ ఆధ్వర్యంలో జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి నిర్వహించారు. **మామిడికుదురు:** మామిడి కుదురు సెంటరో దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు

జెవివి ఆధ్వర్యంలో హిరోషిమా డే

అమలాపురంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెవివిసభ్యులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో హిరోషిమా డే మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుద్ధాలు వద్దు.. ప్రపంచ శాంతి ముద్దు' అనే కార్యక్రమంలో నాయకులు పాల్గొని ప్రసంగించారు.

అమలాపురం: జిల్లా జన విజ్ఞాన వేదిక విభాగము అమలాపురం లో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హిరోషిమా డే సందర్భంగా మంగళవారం యుద్ధాలు వద్దు, ప్రపంచ శాంతి ముద్దు అనే కార్యక్రమం నిర్వహించింది. కళాశాల ప్రిన్సిపల్ కవల కోటిలింగం అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో హిరోషిమాపై దాడిని ఖండిస్తూ, తోటి మానవుల ప్రాణాలను ఫణంగా పెట్టే సామ్రాజ్యవాదాన్ని విడనాడాలని, విశ్వ మానవ ప్రేమను పంచే మానవతా వాదాన్ని పెంచాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవ కళ్యాణం కోసం, ప్రపంచ శాంతికి మాత్రమే వినియోగించాలని జన విజ్ఞాన వేదిక శాఖ పిలుపునిచ్చింది. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు.

మలికిపురంలో జెవివి ఆధ్వర్యంలో ర్యాలీ

కార్యక్రమంలో జెవివి జిల్లా శాఖ ఉపాధ్యక్షులు కోలా వెంకటేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వనుము సోమశేఖరరావు, కళాశాల ఉపన్యాసకులు, విద్యార్థులు, రిటైర్డ్ కళాశాల ఉద్యోగుల చంద్రరావు, సాయిరాం, మంగారాం, సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. **రాజోలు:** ప్రపంచ శాంతి కోసం ప్రభుత్వాలు కషి చేయాలని జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండలం అధ్యక్షుడు పివివి.వర ప్రసాద్ కోరారు. హిరోషిమా డే సందర్భంగా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకనంద ఇంగ్లిషు మీడియం ఉన్నత పాఠశాల్లో కరస్పాండెంట్ పివివి.వరప్రసాద్ అధ్యక్షతన మంగళవారం హిరోషిమా డే నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండలశాఖ ఆధ్వర్యంలో యుద్ధాలు వద్దు- ప్రపంచ శాంతి ముద్దు అంటూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ శాంతిని కోరుకుంటున్నారని అన్నారు.

స్థలాలు పొందినవారు ఆక్రమణలు ఖాళీ చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వ పోరంబోకు స్థలాల్లో అనధికారికంగా ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం ద్వారా మంజూరైన తమ స్థలాలలోకి వెళ్లి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకోవాలని చొప్పెల్ల పంచాయితీ కార్యదర్శి ఎం.శ్యాంసుందర్ మంగళవారం లబ్ధిదారులను హెచ్చరిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామ శివారుల్లో రోడ్ల వెంట పలువురు పేదలు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారన్నారు. వారికి ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన లేఔట్లలో స్థలాలు మంజూరు చేసామన్నారు. స్థలాలు పొందిన వారి నుంచి ఈ పోరంబోకు స్థలాల్లో ఏర్పాటు చేసుకున్న నివాసాలను ఖాళీ చేసి వెళ్లాలని నిబంధన పెట్టమన్నారు. అలాగే వాటిని ఎటువంటి క్రయ విక్రయాలు చేయకూడదని షరతులు విధించామన్నారు. దానికి అనుమతిని తెలియజేస్తూ వారంతా పంచాయతీకి తెలియజేస్తూ ఒప్పంద పత్రాలు అందజేశారన్నారు. కానీ కొందరు స్వార్ధంతో ఇక్కడ ఖాళీ చేస్తూ ఒప్పందాలకు విరుద్ధంగా వేరే వారికి విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం అందిందన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి తెలిపారు.

కౌలు రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలంలో ఇటీవల వచ్చిన వరదలకు అనేక చోట్ల వరి చేలు నీటికి మునిగాయి.ఇ మంగళవారం పలువురు కౌలురైతులు విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తొలకరిలో వర్షాలు, వరదల వల్ల మా వరి చేలు ముంపునకు గురై నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఐ.పోలవరం మండలం పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలో సుమారు 100ఎకరాలు పల్లపు భూమిలో పలువురు యజమానులు, కౌలు రైతులు వరి సాగు పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇటీవల వరదలకు చేలు దెబ్బతిన్నాయిని కౌలు రైతులు కనుమూరి తిరుపతి రాజు,పేరాబత్తుల స్వామినాయుడు దుబ్బులను చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముంపు నీరు వెళ్లే మార్గం లేక సాగుపై పెట్టిన పెట్టుబడులు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు.ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయటం లేదని వారువాపోయారు.ఈ మండలంలో 70శాతం కౌలు రైతులే సాగు చేస్తున్నారని,వీరందరికి భూయజమాని సంతకం నిబంధన లేకుండా సిసి ఆర్ కార్డులను జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

కార్టూ'నిజం'



విద్యార్థి సమస్యలపై పోరాడే వారినే ఎన్నుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పాఠశాల మేనేజ్మెంట్ కమిటి ఎన్నికల్లో విద్యా సమస్యలపై పోరాడే వారినే తల్లిదండ్రులు ఎన్నుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ పంతగడి నరసింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 8న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పాఠశాల మేనేజ్మెంట్ కమిటి ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వారిని మేనేజ్మెంట్ సభ్యులుగాను, ఛైర్మన్ గాను ఎన్నుకోవాలని, అప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు.

శానిటైజర్ ఐటమ్స్ పంపిణీ

ప్రజాశక్తి-మామిడికుదురు

పెదపట్నం లంక సర్పంచ్ సుందర నేడి రాజేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అమలాపురం మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల హరి మనోవికాస కేంద్రం పిల్లలకు స్నాక్స్ ,శానిటైజర్ ఐటమ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిద రఘు, బొక్క శ్రీనివాసరావు సుందరనేడి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

ఈ క్రాప్ ప్రక్రియను జిల్లాలో వ్యవసాయాధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి రైతు తాను పండించిన పంటను ఈ పంట యందు నమోదుచేసుకోవాలన్నారు.

అంబాజీపేట: ఈ పంట ద్వారా సెప్టెంబర్ 15 నాటికి ఈ పంట నమోదు పూర్తి చేయాలని పి.గన్నవరం వ్యవసాయ సంచాలకులు ఎస్‌జెవి. రామ్మోహనరావు అన్నారు. అంబాజీపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం విఎఎ, విహెచ్ఎ ల ఈ పంట ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అనంతరం పుల్లేటికుర్రు వ్యాఘ్రేశ్వరంలో ఇ పంట పక్రియను ఎడిఎ పరిశీలించారు. సెప్టెంబర్ 19 నుండి 24 వరకు రైతు సేవా కేంద్రాల్లో ఇ పంట నమోదు జాతీయ ప్రదర్శన ఉంది. గ్రామ సభ నిర్వహించి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. సెప్టెంబర్ 30న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి సిహెచ్ డి.విజయకుమార్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. **అమలాపురం (అల్లవరం)** అల్లవరం మండలంలోని గుడాల గ్రామంలో జరుగుతున్న ఈ - పంట నమోదు పక్రియను జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తాను పండించిన పంటను ఈ-పంట నందు నమోదు చేయించుకోవాలి అని సూచించారు. ఈ-పంట నమోదు చేయించుకోవడం వలన

పుల్లేటికుర్రులో ఈ- పంట నమోదు పరిశీలిస్తున్న ఎడిఎ,ఎఒలు

రైతులకు పంట నష్ట పరిహారం, పంటల బీమా, వడ్డీలేని రుణాలు, ధాన్యం కొనుగోలు మొదలగు పథకాలు అమలవుతాయి అన్నారు . అల్లవరం మండలంలో ఇప్పటి వరకు 1750 ఎకరాల్లో వరి నాట్లు పూర్తిఅయ్యాయన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంఎ సంషి, మండల వ్యసాయాధికారి ఎన్‌వివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** లొల్ల గ్రామం లోని పంట పొలాలలో ఈ క్రాప్ నమోదు ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి లక్ష్మి మంగళవారం పరిశీలించారు . ఆమె మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాలలో మొత్తం రైతులు 4 వేల 3 వందల ముప్పై ఎనిమిది ఎకరాలలో రైతులు వరి నాట్లు వేశారన్నారు. **అమలాపురం రూరల్:** సమనస, తాండవపల్లి గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు ఈ-పంట నమోదు గురించి రైతులకు వివరించారు. అనంతరం ఈ-పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు.

గాయపడిన పల్లయ్యకు మెరుగైన వైద్యం అందించాలి: సిపిఎం డిమాండ్

తీవ్ర గాయాలతో అమలాపురం ఆసుపత్రిలో పల్లయ్య

ప్రజాశక్తి-అమలాపురం

బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన బాధితుడు పల్లయ్యకు ఆర్‌టిసి యాజమాన్యం మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మంగళవారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ కాట్రేనికోన మండలం కాట్రేని కోనలో ఈ నెల 5వ తేదీ రాత్రి ఆర్‌టిసి బస్సు టర్నింగ్ తిప్పుతూ వెనకనుంచి వస్తున్న విప్పర్తి పల్లయ్య అనే వృద్ధుడిని ఆర్‌టిసి డ్రైవర్ గమనించకుండా నిర్లక్ష్యంగా టర్న్ చేశాడన్నారు. దీంతో బస్సు వెనకభాగం పల్లయ్యను ఢీ కొనడంతో పక్కనే ఉన్న డ్రయినేజీలో పల్లయ్య పడటంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయని అన్నారు. పల్లయ్య తలకి తీవ్రమైన గాయం కావడంతో అమలాపురం ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారన్నారు. తలకి తగిలిన గాయానికి 15 కుట్లుపడ్డాయని, సిటి స్కాన్ చేయాలని, మెరుగైన వైద్యం అందించాలని,పెద్ద ఆస్పత్రికి తీసుకువెళ్లండని వైద్యులు సూచించారన్నారు. పల్లయ్యను కిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లమంటే పట్టించుకోని ఆర్‌టిసి కండక్టర్, డ్రయివర్ ,ఆర్‌టిసి యాజమాన్యం చావు బతుకుల్లో ఉన్న బాధితుడిని వదిలేసి ఎవరిదారిన వాళ్ళు వెళ్లి పోయారన్నారు. పల్లయ్యను ప్రస్తుతం కాకినాడ జిజిహెచ్‌కి తరలిస్తున్నారనిఅన్నారు. బాధితుడికి వెరుగైన వైద్యం అందించాలని ఆర్‌టిసి వారిపై కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. బాదితుడికి న్యాయం చేయాలని కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

నేరాలు ఘోరాలు

పురుగుల మందు తాగిన యువకుడు మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడి పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలం ఎల్లమెల్లి గ్రామానికి చెందిన పాకా నూకరాజు(20) మద్యానికి బానిసై సోమవారం గుర్తు తెలియని గడ్డి మందు తాగేశాడు. వెంటనే అతనని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యాన్ని అందిస్తున్నారు. మంగళవారం పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు అతని భార్య పాక భవాని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఎడిబి రోడ్డులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు వివరాలు మేరకు.. పెదపూడి మండలం జిమామిడాడ గ్రామానికి చెందిన కొత్తల శ్రీను(48) సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో వడ్రంగి పని చేస్తుంటాడు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో కాలేజీ నుంచి టిఫిన్ కోసం ద్విచక్ర వాహనంపై బయటకు వస్తుండగా రాజానగరం నుంచి పెద్దాపురం వైపు వెళ్లే లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడ్డా శ్రీనును జిఎస్ఎల్‌కు తరలించే క్రమంలో మార్గమధ్యలోనే మృతి చెందాడు. అతని కుమార్తె అలుగోలు మాలతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చోరీకి పాల్పడిన ఇద్దరికి జైలు, జరిమానా

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ రహదారిపై చోరీలకు ఇద్దరికి ఒక్కొక్కరికి మూడు ఏళ్ళు జైలుశిక్ష, రూ. 10వేలు చొప్పున జరిమానాను ఆలమూరు మేజిస్ట్రేట్ ఐ.ప్రవీణ్ కుమార్ విధించినట్లు ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం గత ఏడాది అక్టోబర్‌లో మండల పరిధిలో ఉన్న జాతీయ రహదారిపై రాత్రి సమయాలలో దారి దోపిడీలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై పలు కేసులు నమోదయ్యాయన్నారు. ఈ చోరీలపై ప్రత్యేక నిఘా బందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్నామన్నారు. దీంతో జాతీయ రహదారిపై 2023 అక్టోబర్ 30న దారి దోపిడీలకు పాల్పడుతున్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం సంజీవ్ గాంధీనగర్ కు చెందిన గుబ్బల మోషే, రాజమహేంద్రవరానికి చెందిన పొడుగు శివ, మరొక ఇద్దరినీ అదుపులోనికి తీసుకొన్నామన్నారు. అలాగే వారి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్, ఒక కత్తి, కొంత నగదును స్వాధీనం చేసుకుని, సీజ్ చేసి, వారిని జుడిషియల్ కస్టడీ కి పంపించాము. తదనంతరం వారి పై ఆలమూరు కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు చేశామన్నారు. విచారణ అనంతరం ఆలమూరు మేజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ చోరీలకు పాల్పడుఉన్న ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి మూడు ఏళ్ళు జైలు శిక్ష, రూ.పదివేలు జరిమానాను విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో వాదనలు పిపి వి.శ్రీరాములు వినిపించగా, హెడ్ కానిస్టేబుల్ జి.ప్రభాకర రావు సహకారాన్ని అందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

మొగకుదురులో మంగళవారం తెల్లవారుజామున రామాలయం వద్ద తుడిచి వెళ్లుచున్న వ్యక్తిని ఢీకొన్న మోటార్ సైకిల్ కొందని నగరం ఎఎస్ఐ కష్ణ తెలిపారు మొగలికుదురు జగ్గన్నపేట గ్రామానికి చెందిన మట్టపర్తి పల్లయ్య శెట్టి(63) వంట పనులు చేసుకుని జీవిస్తాడు. ప్రతిరోజూ లాగే ఉదయాన్నే ఇంటి దగ్గరలో రామాలయం వద్ద శుభ్రం చేసి నడిచి వస్తున్నాడు. ఈ సమయంలో జగ్గన్నపేట వైపు వస్తున్న మోటార్ సైకిల్ వెనుక నుండి శెట్టిని ఢీకొంది. దీంతో శెట్టి తలకు గాయం అయింది. అతని చికిత్స నిమిత్తం దగ్గరలో గల ఎమ్మెస్ హాస్పిటల్ తీసుకుని వెళ్లి అక్కడ నుండి రాజోలు ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్లి ప్రధమ చికిత్స చేయించి అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం అంబులెన్స్ లో అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తీసుకుని వెళ్లారు. ఈ ఘటనపై బాధితుడు శెట్టి కుమార్తె బి.పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయునికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని బల్లిపాడు ఇసుక ర్యాంపు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు గాయపడ్డాడు. తాళ్లపూడికి చెందిన ఎడ్ల సత్యనారాయణ దొమ్మేరులో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా బైకుపై వెళ్తున్నాడు. బల్లిపాడు ఇసుక ర్యాంపు వద్దకు వచ్చేసరికి రోడ్డుపై బురద ఉండటంతో అదుపుతప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంతో గాయపడిన ఆయన్ని స్థానికులు రాజమండ్రిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నాడు. ఇసుక రవాణా వల్లే రోడ్లు పాడయ్యాయని, అందువల్లే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు.

మైక్‌సెట్‌ను అందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు

గ్రంథాలయానికి మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయానికి మంగళవారం విశ్రాంత హిందీ ఉపాధ్యాయుడు అల్లంరాజు శివరామకృష్ణ, సుబ్రహ్మణ్యేశ్వర ప్రసాద్ మైక్ సెట్, సౌండ్ బాక్స్‌ను బహూకరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజుకు ఆయన మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.కాటమరాజు, పి.జయరాం, బి.అరవింద్, వై.రాజేష్, ఎల్.రాజు, పి.శ్రీధర్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

దేవాలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మల్లాడి కృష్ణారావు

కాంట్రాక్టర్లతో మల్లాడి భేటీ

ప్రజాశక్తి - యానాం

వెంకటేశ్వర స్వామి ఆలయ పున్ణనిర్మాణ పనులు ప్రారంభించేందుకు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు ఆలయ ప్రాంగణంలో కాంట్రాక్టర్లతో భేటీ అయ్యారు. టిటిడి నుంచి కాంట్రాక్టర్లు మంగళవారం యానాం వచ్చారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు కాంట్రాక్టర్లతో కలిసి ఆలయ పునాది పనులను పరిశీలించారు. అనంతరం కాంట్రాక్టర్లకు ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, మంచాల సత్యసాయికుమార్, మల్లాడి శామ్యూల్, గుత్తుల రామారావు, కాపగంటి ఉమాశంకర్ పాల్గొన్నారు.

14లోపు లైసెన్సులకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 14వ తేదీలోపు దీపావళికి తాత్కాలికంగా ఏర్పాటు చేసే బాణాసంచా షాపుల లైసెన్సులకు దరఖాస్తు చేసుకోవాలని డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అధికారి మంగళవారం తెలిపారు. ఈ మేరకు లైసెన్స్ కొరకు రెండు ఫోటోలు, సైట్‌ప్లాన్, లీజ్ అగ్రిమెంట్, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి, ఆధార్ కార్డ్, ఎలక్ట్రిసిటి బిల్, ఎఇ-5 ఫారంలను జత చేయాలన్నారు.

బడ్జెట్‌పై ఎంఎల్ అశోక్ అసంతృప్తి

ప్రజాశక్తి - యానాం

2024 - 25 సంవత్సరానికి సంబంధించి పుదుచ్చేరి సీఎం రంగస్వామి ఈ నెల 2న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం రంగస్వామి ప్రవేశపెట్టిన బడ్జెట్లో యానాం నియోజకవర్గ అభివృద్ధికి సరైన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి సంబంధించి ముఖ్యమంత్రికి అనేకమార్లు ఫిర్యాదు చేసిన కనీసం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకపోగా, కనీస ప్రస్తావన కూడా చేయలేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కొంత మంది సిబ్బందికి జీతాలు సైతం విడుదల చేయలేదన్నారు. గతంలో చేసిన రిలే నిరాహార దీక్షలో సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చి ఇప్పటివరకు కాలయాపన చేశారన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగులు చేస్తున్న నిరసనలో భాగంగా యానాం మున్సిపల్ ఉద్యోగులు పరిపాలనాధికారి కార్యాలయం వద్ద న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, ఖాళీలు భర్తీ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, 2004 తర్వాత పర్మినెంట్ అయిన ఉద్యోగులకు కొత్త పెన్షన్ పథకం అందించడానికి నెలవారీ జీతం(ఇపిఎఫ్) నుంచి మొత్తాన్ని మినహాయించాలని నినాదాలు చేశారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని మహిళ అదృశ్యంపై మంగళవారం యానాం పోలీసులు కేసు నమోదు చేశారు. యానాం కురసంపేట, సుభద్ర నగర్‌లో నివాసం ఉంటున్న వివాహిత పడాల కృష్ణవేణి ఈ నెల ఒకటో తేదీన తన కుమారుడిని తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి ఆమె ఇంటికి రాలేదని, ఆమె కోసం వెతికిన ఫలితం లేకపోవడంతో ఆమె తండ్రి పాలూరి రామకృష్ణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురుగానందం తెలిపారు.

ఏటిగట్ల పరిరక్షణకు చర్యలు

రాజోలు : ఏటిగట్లు పరిరక్షణకు చర్యలు చేపడతామని రాజోలు. రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు.మంగళవారం తాటిపాక, పొదలాడ, రాజోలు, శివకోటి గ్రామాలలో పర్యటించి బలహీనంగా ఉన్న ఏటిగట్లు, పాడయిన పొదలాడ, శివకోటి గ్రామాల ఇరిగేషన్ లాకులను హెడ్ వర్క్స్, ఇరిగేషన్ సిబ్బంది తో కలసి పరిశీలించారు. ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ఏటిగట్లు బలహీనంగా ఉండడం తో బాటు వాటి ఎత్తు తక్కువగా ఉండుట వల్ల వరద సమయం లో నియోజకవర్గ ప్రజలు భయభ్రాంతులకు గురిఅతున్నారని అన్నారు. వీటిని బలపరచడం తో బాటు ఎత్తు పెంచాలని, వరద సమయంలో నీటి ప్రవాహం తీవ్ర స్థాయిలో ఉంటుంది కాబట్టి వాటి ప్రభావం గట్లపై పడకుండా గ్రోయిన్స్ నిర్మాణం చేపట్టాలని, గట్లకు రక్షణ గా రాడు కట్టుబడి కట్టాలని, అవరసమైన చోట కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేపట్టాలని ద్ అన్నారు. వీటితో పాటు శివకోటి, పొదలాడ లాకులను మరమ్మతులు చేయించాలన్నారు. వీటి పై సరైన అంచనాలు తయారు చేసి ప్రభుత్వ దష్టికి తీసుకుని వెళతానని శాసన సభ్యులు దేవ వరప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో కేతా శ్రీనివాస్, గుండుబోగుల పెద్దకాపు, దిరిసాల బాలాజీ, చాగంటి స్వామి, పినిశెట్టి బుజ్జి, మేడిచర్ల రాము, సూరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం అంచనా

ఆత్రేయపురం : గోదావరి శాంతించడంతో గోదావరి నీటిమట్టం తగ్గడంతో మునిగిన ఉద్యాన పంటలను వరద నీరు పూర్తిగా లాగేసింది. ఉద్యాన అధికారులు పంట నష్టం అంచనా వేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. నియోజకవర్గంలోని 4 మండలంలోని ఆత్రేయపురం మండలం 2,529, రావులపాలెం మండలం 1,945, ఆలమూరు మండలం 1,291, కొత్తపేట మండలం 956, కలిపి నియోజవర్గంలో 6, 721 ఎకరాల లంక భూముల్లో రైతులు వివిధ రకాల ఉద్యానవన పంటలను వేశారు. ఎన్ని ఎకరాలు పంట పాడైపోయింది అనేది అధికారుల అంచనా అనంతరం తెలుస్తుంది. నియోజవర్గంలోని నాలుగు మండలాలలో లంకల్లోని ఉద్యానవన పంటలను నష్టం అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదించునున్నట్లు ఉద్యాన అధికారి జి.కోటేశ్వరరావు తెలిపారు

పంట నష్టపరిహారం చెల్లించాలి

రామచంద్రపురం : వరదలకు కె.గంగవరం మండలం పాతకోట గ్రామంలో గల లంకలు పూర్తిగా మునిగి ఉద్యానవన పంటలైన బొప్పాయి, అరటి, వంగ తోటలు, బెండ తదితర పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వాటికి నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ నాయకులు జనిపెల్ల శోభన్ కుమార్ డిమాండ్ చేశారు. పాతకోట గ్రామంలో ఈ పంటలు వరదల కారణంగా పూర్తిగా ధ్వంసం అయ్యాయని దీనితో దళితులకు నష్టం సంభవించిందని ఆయన వివరించారు. దీనిపై వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

'టైక్వాండో' విజేతలకు అభినందన

అంబాజీపేట : అనంతపురం జిల్లా తాడిపత్రి నందు ఈనెల 2, 3, 4 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో సబ్ జూనియర్స్ విభాగంలో అంబాజీపేట శ్రీనివాస టైక్వాండో క్లబ్ విద్యార్థులు మెడల్స్ సాధించారని కోచ్, జిల్లా సెక్రటరీ పితాని త్రిమూర్తులు మంగళవారం తెలిపారు. విజేతలను ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హైస్కూల్ హెచ్‌ఎం కె. సాయిరాం, ఎస్ఐ కె.చిరంజీవి, పీడీ ఆదిలక్ష్మి, పిఇటి సూర్యకుమారి, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులను అభినందించారు.కోచ్ లుగా పిబార్గవి,ఎబి.చైతన్య లు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రజాగాయకుడు, గద్దర్ వర్ధంతి సభను మంగళవారం పట్టణంలో నిర్వహించారు. స్థానిక ఎస్‌సి అంబేద్కర్ బాయ్స్ కళాశాల వసతి గృహం వద్ద ఈ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నో ఉద్యమాలకు గద్దర్ గళం ఉత్తేజాన్ని ఇచ్చిందన్నారు. ఉద్యమాల్లో ఆయన పాటలు ప్రముఖ పాత్రను పోషించాయని అరుణోదయ, పిడిఎస్‌యు ప్రజా సంఘాల నాయకులు అన్నారు.

పురపాలక సంఘం కార్యాలయము, పిఠాపురం

ఆర్.ఒ.సి. నెం. 118/2024-ఇ1 — తేది.06-08-2024

ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

పిఠాపురం పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి 4 పనులకు గాను "రోడ్లు, కాంపౌండ్ వాల్ మరియు ప్లయింగ్ ఎక్యుప్‌మెంట్"గాను అంచనా రూ. 59.00 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా ఈక్రింది తెలిపిన సైట్‌లలో టెండర్లు కోరబడుచున్నవి.

మిగిలిన వివరములు http://tender.apeprocurement.gov.in నందు మరియు ఇతర వివరముల కొరకు సెల్ నెం. 9849906523 ద్వారా తెలుసుకొనవచ్చును.

బిడ్డు డాక్యుమెంటు డౌన్ లోడ్ ప్రారంభ తేది : 07-08-2024 సమయం ఉదయం గం|| 10.00
బిడ్డు డాక్యుమెంటు డౌన్ లోడ్ ఆఖరి తేది : 21-08-2024 సమయం సాయంత్రం గం|| 04.30

ఇ-ప్రొక్యూర్‌మెంటు షార్ట్ టెండరు

పిఠాపురం పురపాలక సంఘం సాధారణ నిధుల నుండి 1 పనికి గాను "JCB సాయంతో గార్బేజ్ తీయించి ట్రాక్టర్‌తో తరలించుటకు"గాను అంచనా రూ. 5.00 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంటు షార్ట్ టెండర్ ద్వారా ఈక్రింది తెలిపిన సైట్‌లలో టెండర్లు కోరబడుచున్నవి.

మిగిలిన వివరములు http://tender.apeprocurement.gov.in నందు మరియు ఇతర వివరముల కొరకు సెల్ నెం. 9849906523 ద్వారా తెలుసుకొనవచ్చును.

బిడ్డు డాక్యుమెంటు డౌన్ లోడ్ ప్రారంభ తేది : 07-08-2024 సమయం ఉదయం గం|| 10.00
బిడ్డు డాక్యుమెంటు డౌన్ లోడ్ ఆఖరి తేది : 12-08-2024 సమయం సాయంత్రం గం|| 04.30

సం/- **కమిషనరు,** పిఠాపురం పురపాలక సంఘం

ప్రమాదపు మలుపులు...

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆర్ అండ్ బి రహదారిపై ప్రమాదకరంగా ఉన్న మలుపులు

మండలంలోని నీలపల్లి ఆర్ అండ్ బి. రహదారికి ఉన్న మలుపులు ప్రమాదాలకు పిలుపు అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఈ మలుపుల వల్ల స్థానిక ప్రజలు, ప్రయాణికులు భయాందోళనకు గురౌతున్నారు. రహదారిపై గుంతల వల్ల ఏ సమయంలో ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన స్థానికుల్లో నెలకుంది. నీలపల్లి జమ్మి చెట్టు వద్ద ఒక మలుపు, 50 మీటర్లలో నంది బొమ్మ వద్ద మలుపు, మరో 50 మీటర్లలో ఎంఎల్‌కె నగర్ సమీపంలో మరో మలుపు ఉన్నాయి. ముఖ్యంగా నీలపల్లి జమ్మి చెట్టు సెంటర్లో మలుపు మరింత ప్రమాదకరంగా మారింది. ఈ మలుపుల్లో జరిగిన ప్రమాదాల్లో పలువురు మృతి చెందగా, అనేక మంది గాయాలపాలయ్యారు. మలుపుల రహదారిపై గుంతలతోపాటు, ఆర్ అండ్ బి రహదారి రెండువైపులా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాల కన్పించని పరిస్థితి నెలకుంది. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈ మలుపులపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఫిజియోథెరిఫీని పరిశీలిస్తున్న ఎంఇఒ

వికలాంగ బాలలకు ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిబిరాన్ని బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ విఆర్‌కె.చౌదరి అన్నారు. మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక వైకల్యం ఉన్న పిల్లలందరికీ క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించడం ద్వారా వారికి ఎంతో ఉపసమనం, ఫలితం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ మున్సిపల్ స్కూల్ హెచ్‌ఎం ఎంఎల్.శివజ్యోతి, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్, బి ఆనందరావు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి కృషి చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో గ్రీన్ ఇండియా పౌండేషన్ అధ్వర్యంలో హిరోషిమా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో శాస్త్రవేత్తల కృషి అభినందనీ యమన్నారు. ప్రపంచ శాంతికి అందరూ కృషి చేయాలని కోరారు. పాఠశాల హెచ్‌ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టెక్నాలజీ ప్రపంచ శాంతికి ఉపయోగపడాలన్నారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రపంచంలో మానవ వినాశనానికి, ఆధిపత్యం కోసం మానవ స్వయంకృపరాధమే కారణమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

దస్తావేజు పడిపోయినది

పంచదార్ల అప్పారావు, తండ్రి: పెద్దిరాజు అను నాకు చెందిన పిఠాపురం సబ్ రిజిస్టర్ ఆఫీసులో 18-03-1963వ తేదీన రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ దస్తావేజు నెం. 687/1963 ను ది. 16-7-2024న కొండెవరం గ్రామంలోని మా ఇంటి నుండి యు.కొత్తపల్లికి పనిపై నా ద్విచక్ర వాహనముపై తీసుకు వెళ్ళగా సదరు దస్తావేజు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈ క్రింది చిరునామాలో అందజేయగలరు.

ఇట్లు: **పంచదార్ల అప్పారావు**
తండ్రి: పెద్దిరాజు, పాటిమీద
కొండెవరం గ్రామం, యు.కొత్తపల్లి మండలం
కాకినాడ జిల్లా, సెల్: 7842585797

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కోరశిఖ మణికంఠ శ్రీనివాస్ S/o. వెంకట సత్యనారాయణ, డో.నెం. 9-141, గొల్లల వీధి, ముమ్మడివరం, ముమ్మిడివరం మండలం, డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన నేను తాడేపల్లిగూడెం మండలం, కొండ్రుప్రోలు గ్రామం తాలూకు సర్వే నెం. 191-2ఎ, 191-2బి-2ర్లు లో ప్లాట్ నెం. 92రు తాలూకు 180 చదరపు గజాల ఇంటి స్థలము ది.24-12-2018న కొనుగోలు చేసి తాడేపల్లిగూడెం ఎస్ ఆర్ ఓ నందు రిజిస్ట్రీ చేయించుకుని క్రయ దస్తావేజు నెం. 11740/2018 ను పొంది ఉన్నాను. సదరు క్రయ దస్తావేజును ది.25-07-2024 న జిరాక్స్ తీయించుకొనుటకు ముమ్మిడివరం గొల్లల వీధిలోని మా ఇంటి నుండి విష్ణు ఆలయం సెంటర్ కు మోటార్ బైక్ పై వెళుతూ ఉండగా ఎక్కడో పడిపోయినది. ఎంత గాలించిన దస్తావేజు దొరకలేదు. కావున సదరు దస్తావేజు గురించి విచారించి లభ్యం కానీ ఎడల నాకు నాన్ ట్రేస్ సర్టిఫికెట్ ఇప్పించవలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాను.

కోరశిఖ మణికంఠ శ్రీనివాస్,
S/o. వెంకట సత్యనారాయణ, డో.నెం.9-141,
గొల్లల వీధి, ముమ్మడివరం, ముమ్మిడివరం మండలం,
డా బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్: 9963668874

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, (సీనియర్ డివిజన్)
O.S.No.7/2014
వాది: పుచ్చకాయలు నవీన్
Vs
ప్రతివాదులు : పుచ్చకాయలు కృష్ణమూర్తి (Died) వగైరా
నోటీసు
To.
7వ ప్రతివాది : పెదపాటి లక్ష్మి, భర్త సురేష్, కేర్ ఆఫ్ హేమలత డోర్‌నెంబర్.4-164, అప్పనరామరాజులంక మధ్య గ్రూఫ్, సఖినేటిపల్లి మండలం, కోనసీమ అంబేద్కర్ జిల్లా.
8వ ప్రతివాది : పెదపాటి సత్య, భర్త సురేష్, కేర్ ఆఫ్ హేమలత, డోర్‌నెంబర్.4-164, అప్పనరామరాజులంక, మధ్య గ్రూప్, సఖినేటిపల్లి మండలం, కోనసీమ అంబేద్కర్ జిల్లా.
పై నెంబరు O.S.No.7/2014 7 మరియు 8వ ప్రతివాదులు అయన మీకు పైకోర్టు నుండి ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినను అమలు జరగనందున ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు ది.13-8-2024వ తేదీన ఉదయం గం.10.00 ని.లకు శ్రీకోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని, హాజరు అయ్యి మీ అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై దావాని మీ పరోక్షమున తీర్మానించబడును, గాన మీకు తెలియజేయడమైనది.
కోర్టు ఉత్తర్వుల ప్రకారం
దేవ రంజిత్ కుమార్, చొప్పల అశోక్,
నర్సాపూర్ — వాది తరపున అడ్వకేట్స్, నర్సాపురం.
తేది.6-8-2024 — సెల్: 98483 32116

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఆలమూరు
O.S. No. 332/2023
Between:
Penumarthy Satyavathi ...*Plaintiff*
AND
Surampudi Ramesh, S/o. Satyanarayana, R/o. D.No. 8-327, Teki Village of Kapileswarapuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema District. ...*Defendant*
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 16-8-2024 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపు కొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఆలమూరు — **జి.రాజశేఖర్**
06-8-2024 — అడ్వకేట్, ఆలమూరు

In The Court Of The IVth Additional Junior Civil Judge :: Kakinada
I.A.No.129/2023 in O.S.No.860/2021
Between:
State Bank Of India, Personal Banking Branch, Kakinada, Through Its Stressed Assets Resolution Centre (SARC) at Kakinada, Rep. by its Asst. General Manager, Kakinada. ...*Petitioner /Plaintiff*
AND
Badugu Rajkumar (Died) and Another ...*Respondents /Defendants*
TO: Proposed Respondent /2nd Defendant:
Badugu Sita Mahalakshmi, W/o. (Late) Raja Kumar, Aged 35 Years, D.No. 1-364/2, Rayadupalem, Opp. M.P.P.School, Ramanayyapeta, Kakinada-533005.
పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన బడుగు రాజ్‌కుమార్ గారు చనిపోయినందున వారి వారసులుగా 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మిమ్ములను చేర్చుటకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్వేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.28-08-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10:30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.రమణమూర్తి, అడ్వకేట్, డో.నెం. 7-8-12, రామారావుపేట కాకినాడ. సెల్: 98485 02492

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 1031/2023 in O.S. No. 648/2023
Between:
Oleti Ramakrishna, S/o. Venkata Rao, Hindu, aged 52 years, Business, Raghudevapuram, Seethanagaram Mandal, R.Jr.CJC. ...*Petitioner/ Plaintiff*
AND
Vallepalli Subbanna Chowdary, S/o. Ramarao (late), Hindu, aged 54 years, Property & Business, D.No. 5-172, Raghudevapuram (V), Seethanagaram Mandal, E.G.District. ...*Respondent/ Defendant*
పై నెంబరు పిటీషనులో రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 27-8-2024 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎ.సుబ్రహ్మణ్యం
రాజమండ్రి — అడ్వకేట్, రాజమండ్రి
06-8-2024 — సెల్: 9393036723

డ్రెయినేజీల్లో పూడికతీత

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని జగపతి నగరం గ్రామపంచాయతీ పరిధిలో రహదారి పక్కన ఉన్న కాలువల్లో పేరుకుపోయిన పూడికను మంగళ వారం తీశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గుడాల శ్రీలత పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, 1వ వార్డ్ మెంబర్ ఆళ్ల శ్రీమన్నారాయణ, భవాని, దొడ్డి సూరిబాబు, చదరం అప్పన్న పాల్గొన్నారు.

మహారాజశ్రీ 6వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 79/2024
Between:
Gonaboina Srinu ...*Plaintiff*
AND
D1. Maddu Poleswara Rao, S/o Venkata Lingam, business, Hindu, aged 57 years, D.No. 7-101, Near Water Tank, Raghunadhapuram village, Rajanagaram Mandal, E.G.Dist.,
D2. Maddu Ganesh Prasad, S/o Poleswara Rao, business, Hindu, ages 34 years, D.No. 7 - 101, Near Water Tank, Raghunadhapuram village, Rajanagaram Mandal, E.G.Dist., ...*1, 2 Defendants*
పై నంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావునా **ది. 22-08-2024 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
ఎ.కె.భాలసుందర్
రాజమండ్రి — అడ్వకేట్
07-8-2024 — రాజమండ్రి
సెల్ : 9849189686

In The Court Of The IVth Additional Junior Civil Judge :: Kakinada
I.A.No.127/2023 in O.S.No.860/2021
Between:
State Bank Of India, Personal Banking Branch, Kakinada, Through Its Stressed Assets Resolution Centre (SARC) at Kakinada, Rep. by its Asst. General Manager, Kakinada. ...*Petitioner /Plaintiff*
AND
Badugu Rajkumar (Died) and Another ...*Respondents /Defendants*
TO: Proposed Respondent /2nd Defendant:
Badugu Sita Mahalakshmi, W/o. (Late) Raja Kumar, Aged 35 Years, D.No. 1-364/2, Rayadupalem, Opp. M.P.P.School, Ramanayyapeta, Kakinada-533005.
పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన బడుగు రాజ్‌కుమార్ గారు చనిపోయినందున వారి వారసులుగా 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మిమ్ములను చేర్చుటకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్వేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.28-08-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10:30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.రమణమూర్తి, అడ్వకేట్, డో.నెం. 7-8-12, రామారావుపేట కాకినాడ. సెల్: 98485 02492

In The Court Of The IVth Additional Junior Civil Judge :: Kakinada
I.A.No.128/2023 in O.S.No.860/2021
Between:
State Bank Of India, Personal Banking Branch, Kakinada, Through Its Stressed Assets Resolution Centre (SARC) at Kakinada, Rep. by its Asst. General Manager, Kakinada. ...*Petitioner /Plaintiff*
AND
Badugu Rajkumar (Died) and Another ...*Respondents /Defendants*
TO: Proposed Respondent /2nd Defendant:
Badugu Sita Mahalakshmi, W/o. (Late) Raja Kumar, Aged 35 Years, D.No. 1-364/2, Rayadupalem, Opp. M.P.P.School, Ramanayyapeta, Kakinada-533005.
పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన బడుగు రాజ్‌కుమార్ గారు చనిపోయినందున వారి వారసులుగా 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మిమ్ములను చేర్చుటకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్వేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.28-08-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10:30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.రమణమూర్తి, అడ్వకేట్, డో.నెం. 7-8-12, రామారావుపేట కాకినాడ. సెల్: 98485 02492

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 648/2023
Between:
Oleti Ramakrishna, S/o. Venkata Rao, Hindu, aged 52 years, Business, Raghudevapuram, Seethanagaram Mandal, R.Jr.CJC. ...*Plaintiff*
AND
Vallepalli Subbanna Chowdary, S/o. Ramarao (late), Hindu, aged 54 years, Property & Business, D.No. 5-172, Raghudevapuram (V), Seethanagaram Mandal, E.G.District. ...*Defendant*
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 27-8-2024 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎ.సుబ్రహ్మణ్యం
రాజమండ్రి — అడ్వకేట్, రాజమండ్రి
06-8-2024 — సెల్: 9393036723

మహారాజశ్రీ రాజమండ్రి 1వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. 544/2023
Between:
Balagam Rama Vaishnavi, Minor rep. by its her mother and natural guardian Balagam Vijaya Bhavani ...*Petitioner*
AND
R-1: N.V.S.N.Murthy, S/o. Prasada Rao, Driver of Car No. AP 39 RU 6666, D.No. 3-1-26, Ravulapalem, Dr. B.R.Ambedkar Konaseema Dist.,
R-2: Ramakurthi Sanjay, S/o. Jagadeeswara Rao, Owner of the Car No. AP 39 RU 6666, D.No. 2-20/1, Ramakurthi vari Street, Uppalaguptam, Gandepalli (M), E.G.Dt.,
నోటీసు
పై నెంబరు గల దావాలో పైన ఉదహరించిన 1 మరియు 2 రెస్పాండెంట్లు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని **ది. 20-8-2024వ తేదీన ఉదయం 10 గం||లకు** హాజరయి ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనిపక్షమందు మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
గేదెల వెంకటేష్
రాజమండ్రి — పిటీషనరు తరపు అడ్వకేట్
02-8-2024 — రాజమండ్రి
సెల్: 9440897173

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పెద్దాపురం
M,V.O.P. 86/2023
Between:
మామిడిశెట్టి కృష్ణవేణి, వగైరా -**పిటీషనర్**
AND
గింజాల లోవరాజు, వగైరా -**రెస్పాండెంట్స్**
R-2: మలిరెడ్డి అనంతలక్ష్మి, W/o. జగ్గప్పదొర, డో.నెం. 2-106, బలరామపురం గ్రామం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ (ఆటో ఓనరు, బేరింగ్ నెం. AP 05 TH 1727)
పై నంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు సమన్లు అమలు నిమిత్తం **ది. 28-8-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.
వాయిదా: 28-08-2024
(By Court Order)
K.V.BHADRA RAO
K.SRIVANI
K.S.CHANDRA RAO
Advocates, Peddapuram
Cell: 94401 77063

In the Court of the Principal Senior Civil Judge at Kakinada
E.P. No. 82/2023 in O.S. No. 92/2008
Between:
Kalyanam Venkata Ramana Rao @ K.V.Ramana Rao and Others ...*DHr's*
AND
Kalyanam Jagadeesh and Others ...*JDr's*
To:
2nd J.Dr: Kalyanam Dinesh, S/o. K.V.Srinivasa Rao, Hindu, aged 36 years, D.No. 1-14-6, Sriram Nagar, Kakinada.
పై నెంబరు అమలు గ్రంధములో 2వ J.Dr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-8-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా: 21-8-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
బి.రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, కాకినాడ
సెల్: 9440323951

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (THE 5 TH ADDL. DISTRICT & SESSIONS COURT) RAJAMAHENDRAVARAM
M.V.O.P.NO. 332/2023
Between:
Malleswarapu Chandra Rao ...*Petitioner*
AND
Bandi Mahendranat and 5 others ...*Respondents*
To:
R3) Bajaj Allianz general Insurance Co. Ltd., Rep. by its Branch Manager, near E seva, Dhanavaipeta, Rajamahendravaram, Rajamahendravaram JCJC.
R4) Kandagalla Lalu Prasad, Naveen Kumar, aged about 19 years, Rider of Motor cycle bearing No.AP 03 BH 0812, R/o. Varalakshmi Nagar, Rajamahendravaram, E.G.Dt. Rajamahendravaram JCJ
R5) Jamapareddu Suresh, S/o. Joga Rao, aged about 30 years, Owner of Motor cycle bearing No.AP 03 BH 0812, R/o. D. No. 10-2/5, Panchayat street, Undrajavaram village and Mandal, W.G.Dt. Tanuku JCJ
R6) Go digit General Insurance Co. Ltd., Rep. by its Branch Manager, D.No. 1-6, Main road, near Veg. Market street, Indrapalem, Kakinada, Kakinada District and JCJ
NOTICE
Please take notice that the above named petitioner filed the above M.V.O.P. under rule 455 of the A.P.M.V. Rules, 1989, r/w Sec.166 of the M.V.Act, 1994. But the M.V.O.P. is stands posted 21-08-2024 for your appearance, you are hereby requested to appear in person or by Advocate before this Hon'ble court **on 21-08-2024 at 10-30 A.M.** Otherwise the matter will be called and decided exparte in your absence.
(By order of the Hon'ble court)
PALA NAGESWARA RAO
Smt. B.N.S.KALYANI
Rajahmundry Advocates
Rajamahendravaram — Cell: 949110666
Dt.01-08-2024 — 9676188999